సూర్య
17 వ
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,8 జూలై 2024



# యువతకు స్ఫూర్తిగా ఎలయన్స్ కృషి



కాకినాడ, మేజర్ న్యూస్ : వివిధ రకాల కార్యక్రమాల ద్వారా యువతలో నాయకత్వ పటిమ కలిగించి, వారు సమాజ వికాస యోజనకై విశిష్ట సేవలు అందించేలా తమ సంస్థ కృషి చేస్తోందని ఎలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ ప్రెసిడెంట్ పాలపర్తి సుబ్బారావు తెలిపారు. కాకినాడ కాస్మోపాలిటిన్ క్లబ్ మీటింగ్ హాలులో ఆదివారం జరిగిన ఎలయన్స్ డిస్ట్రిక్ట్ కాన్ఫరెన్స్‌కు ఆయన మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణం చేయించారు. సంస్థ ఏర్పడిన నేపథ్యం, ఎలయన్స్ ఆధ్వర్యాన చేపట్టిన సేవా కార్యక్రమాల నిర్వహణ గురించి వివరించారు. ముఖ్యంగా సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ బాధ్యత యువతలో పెంచాల్సిన బాధ్యతను సంస్థ స్వీకరించిందన్నారు. ప్రోగ్రాం ఛైర్మన్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ డా.సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి గత సంస్థలకు ఎలయన్స్‌కు తేడాను వివరిస్తూ మధ్యతరగతి వారు కూడా సభ్యులుగా చేయవచ్చునని తెలిపారు. ఈ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యాన విశ్వమానవ సౌభ్రాతృత్వం వ్యాప్తి కై సేవ, స్నేహ సమ్మేళనాలను నిర్వహిస్తూ సమారాధనకు సంబంధించిన వివిధ రకాలుగా ప్రయత్నిస్తున్నామని వివరించారు. సంస్థ సమన్వయ కమిటీలు రూపొందించిన విజయగీత, జీవన నైపుణ్యాలు పుస్తకాలు ఆవిష్కరించారు. ఈ సదస్సు లో ఇంటర్నేషనల్ డైరక్టర్ ఇంజనీరు మూర్తి, గవర్నర్ గన్ని గోపాలకృష్ణ, వైస్ గవర్నర్ డా. వింజరపు జనార్దనం, పాస్ట్ గవర్నర్ యు.వరప్రసాద్, కేబినెట్ కోశాధిపతి దీక్షితుల సుబ్రహ్మణ్యం, ఎం.వరాహ నర్సింహమూర్తి, ఎ.సత్యనారాయణ, జి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నగరాన్ని సుందరీకరణతో పాటు, ప్రజలందరూ

# ఆహ్లాదకరంగా ఆనందించే విధంగా రివర్ ఫ్రంట్ పనులు చేపట్టనున్నాం

- మురుగునీరు పారుదలకు శాశ్వత పరిష్కారం అండర్ డ్రైనేజీ
- ఆ దిశగా నగరపాలక సంస్థ చర్యలు చేపట్టనుంది
- నగరంలో గంజాయి బ్యాచ్‌ని అరికట్టేందుకు "మీ భద్రత మా బాధ్యత" అనే నినాదంతో ప్రజలకు అవగాహన
- రాష్ట్ర ముఖ్యమంత్రి" మీ భద్రత నా బాధ్యత"అనే అంశంతో రాష్ట్రం నలుమూలల కార్యక్రమాల్ని చేపడుతున్నారు
- సిటీ శాసనసభ్యుల ఆదిరెడ్డి వాసు



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : నగరాన్ని మరింత సుందరీకరణ చేయడంతో పాటు, ప్రజలందరూ ఆహ్లాదకరంగా ఆనందించే విధంగా రివర్ ఫ్రంట్ పనులు నగరపాలక సంస్థ పర్యవేక్షణలో చేపట్టడం జరుగుతుందని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. ఆదివారం స్థానిక గోదావరి గట్టున ఉన్న పూలే వారి విగ్రహం వద్ద గోదావరి రివర్ ఫ్రంట్ నిర్మాణం ఇతర అభివృద్ధి అంశాలపై నగరపాలక సంస్థ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ అవగాహన లేని తో నాణ్యత లేని పనులను గత ప్రభుత్వ పాలకులు గోదావరి రివర్ ఫ్రంట్ లను చేశారన్నారు. ఇటువంటి విధానానికి స్వస్తి పలికి ప్రజలతో మమేకమైవారి సూచనల మేరకు అభివృద్ధి పనులనుఈప్రభుత్వం చేపట్టడం జరుగుతుందన్నారు. పద్మావతి ఘాట్లో చేపట్టే పనులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చేస్తామన్నారు. అప్పటి కౌన్సిలర్ రంగారావు ప్రతిపాదించిన అంశాన్ని అప్పటి మున్సిపల్ కమిషనర్‌నిర్మాణంచేయడం జరిగిందని పేర్కొన్నారు. పిండ ప్రధానం చేసేందుకు వీలుగా గోదావరి నదిలోనికి 20 అడుగుల ర్యాంపు నిర్మాణ బాధ్యతలనునగరపాలకసంస్థ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని, అందుకు సంబంధించిన డిజైన్స్ కూడా ఉన్నాయని, దీనిపై కార్పొరేట్ అధికారులతో చర్చించడం జరిగిందని శాసనసభ్యులు ప్రజలకు హామీ ఇచ్చారు.

**-"మీ భద్రతమాబాధ్యత"..** నగరంలో గంజాయి బ్యాచ్ ని అరికట్టేందుకు "మీ భద్రత మా బాధ్యత" అనే నినాదంతో నగర ప్రజల రక్షణ బాధ్యత లక్ష్యంగా ప్రారంభించి ప్రజలకుఅవగాహన కల్పించడం జరుగుతుందని శాసనసభ్యులు పేర్కొన్నారు. రివర్ ఫ్రంట్‌నూతన విధానంతో గంజాయి బ్లేడ్ బ్యాచ్ వారి వల్ల ఎటువంటి అసౌకర్యాలు లేకుండా డిజైన్ చేయడం ఆ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వర్షపు నీరు, మురుగు నీరు వేగవంతంగా పారుదలయ్యే విధంగా ఛానల్ మరమ్మతులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గత మూడేళ్లుగా ఆ ఛానల్ మరమ్మతులకు నోచుకోలేదన్నారు. అమృత పథకం ద్వారానగరంలోఅండర్ డ్రైన్‌విధానాన్నిగతంలోనే ప్రతిపాదనలు సిద్ధం చేసిన ముందుకు సాగలేదన్నారు. నేడుఎన్డీఏ రాజమండ్రి నగరం లో వ్యాపారస్తులకు ప్రజలకుఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అండర్ డ్రైన్ నిర్మించే విధంగా చర్యలు చేపట్టనున్న మన్నారు. ఈ విధానం వలన గోదావరి నదిలోకి మురుగునీరు వెళ్లే అవకాశం లేదన్నారు. అండర్ డ్రైన్ నిర్మాణం రాబోయే పుష్కరాలు లోపు చేపట్టే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్‌తో చర్చించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. నగర అభివృద్ధి దిశలో ప్రజలతో చర్చించి ప్రతి కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. నగర అభివృద్ధి దిశలో డ్రైనేజీ అంతర్గత రహదారులు గోదావరి రివర్ ఫ్రెండ్ వంటి అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక పార్లమెంటు సభ్యులు పురందేశ్వరి కూడా కేంద్రం నుంచి నిధులు చేస్తారని ఆయన పేర్కొన్నారు. డ్రైనేజీద్వారా మురుగునీరుపారుదలకు శాశ్వత పరిష్కారం అండర్ డ్రైనేజీ అన్నారు. త్వరలో అండర్ డ్రైనేజీ నిర్మాణ బాధ్యతలను చేపట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా రివర్ ఫ్రంట్‌నమూనావిధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడు "మీ భద్రతనాబాధ్యత"అనేఅంశంతోరాష్ట్రంనలుమూలల కార్యక్రమాల్నిచేపడుతున్నారనిశాసనసభ్యులుఈసందర్భంగా అన్నారు. ఈకార్యక్రమంలో నగరికపాలకు సంస్థఎస్ఈపి.పాండు రంగారావు, ఈఈఎన్‌హెచ్‌మదర్‌షాఅలీ,డిఈబి.విరమణ మూర్తి, స్థానిక నాయకులు అనుశ్రీ సత్యనారాయణ,వై శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ మాదిగ పోరాటం స్ఫూర్తిదాయకం

- అంబాజీపేటలో కృష్ణ మాదిగ జన్మదినోత్సవం, ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం



అంబాజీపేట, మేజర్ న్యూస్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాటం స్ఫూర్తిదాయకమైనదని, షెడ్యూల్డ్ కులాలలోని 59 ఉపకులాలకు రిజర్వేషన్లు అందాలనే ఆయన సంకల్పం బలమైనదని పలువురు వక్తలు అన్నారు. అంబాజీపేటలో మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవంతోపాటు ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద వేడుకలను నిర్వహించారు. మండల దండోరా యువత ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దిగుమర్తి చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన కృష్ణ మాదిగ జన్మదినం, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కేకును కట్ చేసి, బాణాసంచాను కాల్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలకు అందిస్తున్న ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లలో ఎస్సీ ఉప కులాలకు అందించాలనే కృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నారన్నారు. మాల, మాదిగ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని, ఆయన పోరాటంతో మాదిగ వర్గీయులకు సమాజంలో మంచి గుర్తింపు వచ్చిందన్నారు. దివ్యాంగులకు రూ.6 వేలు ఫించను పెంచేలా కృషి చేసిన కృష్ణ మాదిగ దివ్యంగులకు ఆరాధ్య దేవుడయ్యాడని కొనియాడారు. అంతకుముందు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కృష్ణ మాదిగకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లి సుధాకర్, దాసరి వీర వెంకట సత్యనారాయణ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, కొర్లపాటి గోపి, దొమ్మేటి సాయికృష్ణ, బొంతు పెదబాబు, మైపాల తాతాజీ, రవణం రాము, కాప నాగభూషణం, పెదపూడి శ్రీను, ఉందుర్తి నాగబాబు, నవుండ్రు వెంకటరమణ, మంద రాజేష్, మంద వెంకటేశ్వరరావు, క్రాప దుర్గారావు, నేదునూరి రాజ్ కుమార్, నేదునూరి పెద్దిరాజు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, సుంకర పేరయ్య నాయుడు, కొర్లపాటి ఢిల్లీ, చింతపల్లి సీతారాంప్రసాద్, కొప్పినీడి ఈశ్వరరావు, గోసంగి సత్యనారాయణ, కొల్లూరి శివ తదితరులు పాల్గొన్నారు.

## సరఫరాకు సిద్ధంగా 1,13,293 మెట్రిక్ టన్నుల ఇసుక

- జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి వెల్లడి



కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ద్వారా కాకినాడ జిల్లాలోని గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, ఏ.డి.బి. సెంటర్ పెద్దాపురం ఇసుక నిల్వ కేంద్రం నందు గల 1,13,293 మెట్రిక్ టన్నుల ఇసుకను సోమవారం నుండి వినియోగదారులకు సరఫరా చేయడానికి నిర్ణయించడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుకను రీచ్ నుండి డిపో వరకు చేర్చిన ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు, తవ్వకం, జిఎస్‌టి, లోడింగ్ మరియు పరిపాలన చార్జీలు మొత్తం కలిపి ఒకటన్నుఇసుకకు655 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. వినియోగదారులు ఒక టన్ను ఇసుకకు 655 రూపాయలు డిపో వద్ద క్యూ ఆర్ కోడ్ ద్వారా చెల్లించి లేదా ఈ క్రింది తెలిపిన స్టేట్ బ్యాంక్‌నందుచెల్లించి దానికి సంబంధించిన రసీదును గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్,ఏ.డి.బి. సెంటర్,పెద్దాపురం ఇసుక డిపో వద్ద చూపించి వారికి సంబంధించిన లారీలో లోడ్ చేసుకుని ఇసుక తీసుకెళ్లవచ్చునని కలెక్టర్ తెలిపారు. ఇసుక రవాణా చార్జీలు వినియోగదారుడే భరించవలసి ఉంటుందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

బ్యాంక్ ఖాతా వివరాలు :
Collector and District magistrate,
Account no:43130884548,
IFSC code no: SBIN0000850,
UPI ID:dlsckakinada@sbi.

మరిన్ని వివరాలకోసం జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి కాకినాడసెల్‌నెంబర్9100688814ను సంప్రదించవచ్చునని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలియజేశారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వ్యవస్థ

- 9.30.కి దయల్ యువర్ కమిషనర్



కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం పదిన్నర గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్నినిర్వహి స్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు తెలిపారు. స్థానిక శారదాదేవి ఆలయం సమీపంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజల నుంచి నేరుగా సమస్యలపై వినతులు స్వీకరిస్తామన్నారు. అలాగే ఉదయం 9:30 నుంచి పదిన్నర వరకు దయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామన్నారు. కార్పొరేషన్ కార్యాలయ ఫోన్ నెంబర్ 0884-2357800 కు సమస్యలు తెలియజేయవచ్చునని కమిషనర్ సూచించారు. దయల్ యువర్ కమిషనర్, ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చునని కమిషనర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

## ఎంపీ పురందేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ జగదీశ్



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ పి. జగదీశ్ ఆదివారం ఉదయం రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని స్థానిక జెఎన్ రోడ్డులోని ఎంపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురంధేశ్వరికి పుష్పగుచ్చం అంద జేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఆ సమయంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కూడా ఎంపీని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# భక్తాభీష్ట ప్రదాయిని వారాహి



కాకినాడ,మేజర్‌న్యూస్ : వేదవిజ్ఞాన ప్రతిష్ఠానం ఆధ్వర్యంలో స్థానిక రామారావుపేటలోని ప్రతిష్ఠానం కార్యాలయం నందు వారాహి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశేష హోమ కార్యక్రమం ఆదివారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు పాల్గొన్నారు.

పండిత దత్తాత్రేయ శర్మ మాట్లాడుతూ ఆదివారం నాడు పుష్యమి నక్షత్రం వస్తే పుష్యార్క యోగముగా శాస్త్రంలో ప్రస్యావించబడిందని, ఆనాడు విశేష పూజా కార్యక్రమాలతో పాటు హోమ కార్యక్రమాన్ని కూడా జరిపిస్తే ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవనం కొనసాగిస్తారన్నారు. ఈరోజు వారాహి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వారాహి అమ్మవారిని స్మరిస్తూ వేదమంత్రాలతో హోమాన్ని నిర్వహించడం జరిగిందని, రెండు హోమాలు దిగ్విజయంగా జరగడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ప్రముఖ జ్యోతిష్య పండితులు డాక్టర్ పుసులూరి ఫణిశర్మ (రాజమండ్రి) మాట్లాడుతూ హోమ కార్యక్రమాల ద్వారా ప్రాంతము, సమాజము, ప్రజలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని చెప్పారు. ప్రతిష్ఠానం వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ చెరుకుపల్లి లక్ష్మీనరసింహశర్మ ఆశయాలకు అనుగుణంగా సమాజంలోని ప్రజలు సుఖసంతోషాలతో జీవనం సాగించాలన్న ప్రధాన ఆశయంతో డా॥ చెరుకుపల్లి నిత్యము హోమ కార్యక్రమాలను జరిపేవారని, వారి అనంతరం శిష్యబృందం వాటిని కొనసాగిస్తున్నారని చెప్పారు. వారాహి అమ్మవారి యొక్క విశిష్టతను వివరిస్తూ ప్రజలు అమ్మవారిని సేవించిన యెడల రక్షణ కలగడమే కాక ఎటువంటి భయాలకు లోను కారనీ చెప్పారు. కమిషనర్ వెంకటరావు మాట్లాడుతూ నగర ప్రజలందరూ ఆనందంగా జీవనం సాగించాలన్నదే తమ ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు. ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహించాల్సిందిగా ప్రతిష్ఠానం కార్యవర్గాన్ని కోరారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ సుబ్బారావు మాట్లాడుతూ, ఈనెల 14వ తారీకు ఆదివారం వారాహి మహాహోమ పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా జరుగుతుందని, నగర ప్రజలందరూ పాల్గొనవలసిందిగా కోరారు. ఇటువంటి కార్యక్రమాలను వ్యక్తిగతంగా చేయడం కష్టసాధ్యమని, ధార్మిక సంస్థలు చేస్తున్న తరుణంలో వాటిలో భాగస్వామ్యం వహించి సహాయ సహకారాలను అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. 14వ తారీకు ఉదయం ఏడున్నర గంటల నుండి వారాహి పూజా కార్యక్రమం ప్రారంభమవుతుందని, 9 గంటలకు మహా పూర్ణాహుతి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాజేష్, జర్నలిస్టు డాక్టర్ పరశురామ్, సీసీ నాగేశ్వరరావుతో పాటు పలువురు పాల్గొన్నారు. అంతకుముందు డాక్టర్ చెరుకుపల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి రెండవ రోజు పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం



రామచంద్రపురం, మేజర్ న్యూస్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం 60 వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా మరియు ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం మాదిగ దండోరా జెండా వందనం చేసిన శుభ సందర్భంగా రామచంద్రపురం ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు వద్ద బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహ కమిటీ లంక సత్యం ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ ఎస్సీ మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ పలివెల రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమం నకు ముఖ్యఅతిథిగా నియోజవర్గ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ సిర్రా సురేష్ మరియు కాజులూరు మండలం కన్వీనర్ ఖండవల్లి శ్రీనివాసరావు, పట్టణ టిడిపి నాయకులు లంక సత్యం పాల్గొని సుధీర్ఘ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమంతో పాటు ప్రజా సమస్యలపై చిన్నపిల్లల గుండెకు సంబంధించిన శాస్త్ర చికిత్స కోసం, వికలాంగుల పెన్షన్ల, రైతుల సమస్యపై కార్మిక సమస్యలపై అనేక ప్రజా సమస్యలపై ఎంఆర్‌పిఎస్ కృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమలు చేసి సాధించిన ఘనత ఎంఆర్‌పిఎస్ కే సాధ్యమని రాబోయే రోజులలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఎన్.డి.ఏ. కూటమిలో సాధిస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ నాయకులు లంక రాజు, పోసపల్లి రాజు, పువ్వుల వరప్రసాద్ శర్మ, పలివెల ప్రకాష్, లంక సుధాకర్, పువ్వుల ప్రకాశరావు, తాతపూడి సుబ్బారావు, పలివెల రాంబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐదు పంచాయితీలు కాదు మండలాన్ని తెలంగాణా రాష్ట్రంలో కలపండి

- అఖిలపక్షం నాయకులు



ఎటపాక, మేజర్ న్యూస్ : ఐదు పంచాయితీలు కాదు మండలాన్ని తెలంగాణా రాష్ట్రంలోకి కలపాలని ఎటపాక అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలోని తోటపల్లి గ్రామంలో అఖిల పక్షం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటపాక మండలంలోని ఐదు పంచాయితీలైన కన్నాయిగూడెం, పిచ్చుకల పాడు, ఎటపాక, పురుషోత్త పట్నం, గుండాలను తెలంగాణలో కలపాలని చూస్తున్నారని, ఐదు పంచాయితీల బదులుగా మండలం మొత్తాన్ని తెలంగాణలో కలపాలని స్పష్టం చేశారు. మండలానికి ఆ ఐదు పంచాయతీలు గుండె లాంటివి అని, ఆ ఐదు పంచాయతీలను తెలంగాణా రాష్ట్రంలో కలిపితే మిగిలిన 16 పంచాయతీలు దిక్కు లేనివి అవుతాయని, ఆ పంచాయతీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతారని, ఆ ఐదు పంచాయతీలపై మిగిలిన పంచాయతీలు ఆధారపడి ఉన్నాయని, 21 పంచాయితీలలో ఐదు పంచాయితీలను తెలంగాణలో కలిపితే మిగతా 16 పంచాయితీలకు మండల కేంద్రం లేకుండా పోతుందని వారు అన్నారు. ప్రతి ఏటా వరదలతో మా ప్రాంతం ముంపునకు గురవుతున్న వరదలతో ఇబ్బందులు పడుతున్నా మాకు న్యాయం జరగడం లేదన్నారు. మరలా 16 పంచాయితీలను విడదీసి మండల కేంద్రాన్ని నిర్మించాలంటే చాలా ఇబ్బందికర పరిస్థితి వస్తుందన్నారు. అంతే కాకుండా విద్యార్ధులు చదువుకోవడానికి పాఠశాలలు, కాలేజీలు మండల కార్యాలయాలు లేకుండా పోతాయన్నారు. మమ్మల్ని పోలవరం పేరుతో ఏపీలో విలీనం చేశారని, మాకు ఇంతవరకు పోలవరం ప్యాకేజీ, నష్ట పరిహారం అందలేదని, ఐదేళ్ళకొక్కసారి జిల్లా మారుతున్నం తప్పా పోలవరం పేరుతో న్యాయం జరగడం లేదన్నారు. ముందుగా మాకు పోలవరం ప్యాకేజీ ఇచ్చి మమ్మల్ని తరలించండి, లేదంటే ఐదు పంచాయితీలకు బదులుగా మండలం మొత్తాన్ని తెలంగాణలో కలపాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్రంలో ఐదు పంచాయతీలను కలిపే ఆలోచన రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వెనక్కు తీసుకోవాలని, ఆ 16 పంచాయతీ ప్రజలను ఇబ్బందులకు గురి చెయ్యవద్దు అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పూసం రాఘవయ్య, జనసేన మండల అధ్యక్షులు మారసు గంగాధర్, అఖిల పక్షం నాయకులు చిట్లూరి రత్నాకర్, గజ్జల బాలయ్య, బండారు సత్యనారాయణ, నలజాల వెంకన్నబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావు కుటుంబానికి సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ఆసరా



కాకినాడ,మేజర్‌న్యూస్ : న్యూరాలజీకి సంబందించిన సమస్యతో మంచానికే పరిమితమైన వెంకట్రావు కుటుంబాన్ని ఆదుకునేందుకు సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ముందుకు వచ్చి చిన్నారుల చదువులు, కుటుంబ భాద్యతను తీసుకున్నట్లు ట్రస్ట్ సెక్రటరి బాపిరాజు తెలిపారు. కాకినాడ రూరల్ మండలం పెనుమర్తి గ్రామంలో భీమాబత్తుల వెంకట్రావు ఆనారోగ్యంలో గత 5 సంవత్సరాలుగా మంచానికే పరిమితమైయ్యారు. కుటుంబ పోషణ కష్టంగా పరిణమించిన తరుణంలో సతీష్‌బాబు షౌండేషన్ దృష్టికి తీసుకువెళ్ళారు. దాంతో ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, సెక్రటరీ బాపిరాజులు పిల్లల చదువులకు అసవరమైన పుస్తకాలు, పోషణ నిమిత్తం వారి ఇంటి వద్దనే హెూటల్ నడుపుకునేందుకు షెడ్డును నిర్మించేందుకు హామీ ఇచ్చారు. అందులో భాగంగా చిన్నారుల చదువుకు అవసరమైన పుస్తకాలను సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా అందించారు. హెూటల్ షెడ్ నిర్మాణం నిమిత్తం స్థలాన్ని పరిశీలించి త్వరలో నిర్మించి అందిస్తామని తెలియజేసారు.

## వీఆర్వో గణపతి మృతిపై ఎమ్మెల్యే విచారం





రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరంలో వీఆర్వో మిర్తివాడ గణపతిరెడ్డి భౌతికకాయానికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షులు విజయ్ భాస్కర్ ఆదివారం నివాళులర్పించారు. రంపచోడవరం రెవిన్యూ డివిజన్ పరిధిలో వీఆర్వోగా పనిచేస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన గణపతి గుండెపోటుతో మరణించారు.

ఈ విషయం తెలిసిన వెంటనే వారి ఇంటివద్దకు వెళ్లి వారి భౌతికకాయానికి రంపచోడవరం ఎమ్మెల్యే, తెలుగు యువత అధ్యక్షులు విజయభాస్కర్ నివాళులు అర్పించారు. వారి ఉద్యోగ రీత్యా ప్రజాసేవలో తనదైన ముద్ర వేశారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ మిర్తివాడ గణపతిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఎమ్మెల్యే శిరీష దేవి తోపాటు మాజీ శాసనసభ్యులు చిన్నంబాబూ రమేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దేవీపట్నం మండలం దొనలంకపాలెం గ్రామానికి చెందిన మిర్తివాడ గణపతిరెడ్డి స్థానికంగా వీఆర్వోగా విశేష సేవలందించి ప్రజలు, ప్రజాప్రతినిధులు అధికారుల అభిమానం పొందారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోనూ గణపతి రెడ్డి విఆర్ఓగా విశేష సేవలు అందించారు. ఆయన మృతిపై స్థానికులు విచారం వ్యక్తం చేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## ఘనంగా మహాలక్ష్మి అమ్మవారి తీర్థం

**– అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అల్లవరం పోలీసు బందోబస్తు**



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామంలో గ్రామ దేవత మహాలక్ష్మి అమ్మవారి తీర్థం ఘనంగా జరిగింది. మూడు రోజులపాటు జరిగే తీర్థంలో పలు రాష్ట్రాల నుంచి, జిల్లాలనుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. గ్రామ దేవత అయిన మహాలక్ష్మి అమ్మవారిని గ్రామ ఆడపడుచులు వచ్చి గ్రామదేవతకు మొక్కులు తీర్చుకున్నారు. ఈ తీర్థంలో ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా అల్లవరం పోలీసు వారు బందోబస్తు నిర్వహించారు.

## రాజవొమ్మంగిలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం



**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ జన్మదినవేడుకలు**

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భవ దినోత్సవం, మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్సీ పేటలో ఆదివారం ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులుపెద్దాడ నూకరాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అయినవిల్లి యోహన్, గ్రామ మాజీ సర్పంచ్ చీడిపల్లి అప్పారావు లుముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జండా వందనం నిర్వహించికేక్ కట్ చేసి పంచిపెట్టారు. మండలంలో ఎమ్మార్పీఎస్ బలోపేతానికి అందరూ ఐక్యతతో ఉండి ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అయినవిల్లి శివ, శ్రీనివాసు, అడ్డాల ప్రశాంత్, వల్లూరి మధు, మోర్త చిన్న, వైరాల శివ తదితరులు ఉన్నారు.

# అధ్వానంగా ప్రధాన రహదారి!









**– గోతులు వల్ల పెరుగుతున్న ప్రమాదాలు**

**– ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రాజమండ్రి – భద్రాచలం ప్రధాన రహదారిలో పలుచోట్ల రహదారి గోతులు పడడంతో ప్రయాణికులు, మోటార్‌వాహనాలసిబ్బంది,ద్విచక్రవాహనదారులుపలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్ అంతా గోతులు పడడంతో ప్రమాదాలు జోరుగా జరుగుతున్నాయి. ముఖ్యంగా రంపచోడవరం మండలం ఐ.పోలవరం నుండి రంపచోడవరం, పెదగెద్దాడ, సున్నంపాడు, దేవరపల్లి, మారేడుమిల్లి మీదుగా వాలమూరు వరకు ప్రధాన రహదారి మొత్తం గోతుల మయంగా మారడంతో వాహన సిబ్బంది ప్రయాణికులు పర్యాటకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఐ.పోలవరం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానంకు చెందిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, పర్యాటక పార్కు సమీపంలో రోడ్డు మరీ అధ్వానంగా తయారైంది. వంతెన సమీపంలో ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గోతులు ఉండడంతో ద్విచక్ర వాహనాలతో పాటు పెద్ద వాహనాలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. పర్యాటక ప్రదేశాలు తిలకించేందుకు వచ్చే పర్యాటకులకు చెందిన వాహనాలు తరచూ ప్రమాదాల్లో చిక్కుకుంటున్నాయి.

అలాగే రంపచోడవరంలో మూడు సంవత్సరాల క్రితం అభివృద్ధి చేసిన రహదారి సైతం వర్షాలకు పూర్తిగా దెబ్బతిని పలుచోట్ల గోతులు పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలకు రోడ్డుపై గోతుల్లో నీరు నిల్వ ఉండడంతో రహదారి మరింత అద్వానంగా మారుతుంది. నిత్యం వందలాది వాహనాలు తిరిగే భద్రాచలం ప్రధాన రహదారి మరమ్మతులు విషయంలో పాలకులు ఎవరు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ రహదారి మరమత్తులు చేయాల్సిందిగా చాలా కాలంగా ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భద్రాచలం ప్రధాన రహదారి అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రహదారి మరమత్తులు విషయమై రహదారులు భవనాలశాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాయికిరణ్‌ను ప్రశ్నించగా ఈ రహదారి మరమత్తులు చేయడానికి రూ.50 లక్షలు మంజూరు నిధులు అయ్యాయని తెలిపారు. పనులు చేయడానికి కాంట్రాక్టర్ వస్తే త్వరలో మరమ్మతు పనులు చేపడతామని తెలిపారు.

## అల్లూరి వెంకటేశ్వరరావు 91వ జయంతి



**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** కొవ్వూరు అవంతి ఫీడ్స్ వ్యవస్థాపక చైర్మన్ అల్లూరి వెంకటేశ్వరరావు 91వ జయంతి కార్యక్రమాన్ని అవంతి ఫీడ్స్ ఉద్యోగులు ఆదివారనాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు కొవ్వూరు ఫ్యాక్టరీ ఆవరణలో అల్లూరి వెంకటేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఫ్యాక్టరీ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 150 మంది ఫ్యాక్టరీ సిబ్బంది,ఏబీఎన్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అల్లూరి వెంకటేశ్వరరావు సేవలను కొనియాడారు. అనంతరం కొవ్వూరు మండలం పసివేదల గ్రామంలో అల్లూరి బాపినీడు హెల్త్ క్లినిక్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు మూడు వందల మంది పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవంతి ఫౌండేషన్ ద్వారా ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కె.వి రాజు, డీజీఎం డి.రామకృష్ణ, ఈజిఎంలు ఎన్.హరి గోపాల్, వై.రామచంద్రం, సీనియర్ హెచ్ ఆర్ మేనేజర్ వి.అమ్మిరాజు, మేనేజర్లు జి.శ్రీనివాసరావు, వై. వి.కృష్ణారావు,హెచ్ ఆర్ మేనేజర్ జీవివి.రామారావు, ఎస్.తాతాజీ,యు.మోహన్ రావు,పి.రామారావు మరియు అల్లూరి బాపినీడు హెల్త్ క్లినిక్ డాక్టర్లు సిబ్బంది, బొల్లినేని ఆసుపత్రి డాక్టర్లు,అవంతి ఫీడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ఆలయంలో హైకోర్టు జడ్జి పూజలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని ఆదివారం హైకోర్టు జడ్జి టీ మల్లికార్జునరావు దర్శించుకున్నారు. ఆలయ ఆలయ ఉపకమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, ఆలయ అర్చకులు హైకోర్టు జడ్జి మల్లికార్జునరావుకు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి హైకోర్టు జడ్జి టి.మల్లికార్జునరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రాక్ సిరామిక్స్ వర్కర్ల పోరాటానికి అంగన్ వాడీల మద్దతు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** అక్రమ తొలగింపులకు నిరసనగా రాక్ సిరామిక్స్ గేటు ముందు సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తున్న కార్మికులకు ఎ.పి.అగన్ వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పెద్దాపురం ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దాడి బేబి, ఎస్తేరు రాణి, నాగమణి, దేవి లు కార్మికుల వద్దకు వచ్చి మద్దతు తెలిపారు. గేటు ముందు కార్మికుల పోరాటం సందర్భంగా దాడి బేబి మాట్లాడారు. కార్మికులను అక్రమంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించిందన్నారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతుంటే కార్మిక శాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మంత్రికి కూడా అబద్దాలు చెబుతున్న కంపెనీ యాజమాన్యం ఇంక ఎవర్నిపట్టించుకుంటుందని ఎద్దేవ చేసారు.రాక్ సిరామిక్స్ కార్మికులకు సిఐటియు అన్ని సంఘాలు మద్దతుగా ఉంటామని తెలిపారు.కార్మికులమద్దతుగా అంగన్ వాడీలను సమీకరిస్తామని తెలిపారు.ార్యక్రమంలో భాగంగా వాలీబాల్ ఆడుతూ కార్మికులు నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతి కుమార్, చంద్రశేఖర్, గంగాధర్, సతీష్, రామకృష్ణ, వరప్రసాద్, మల్లికార్జునరావు, గంగాధర్, క్రాంతి, మంగారావు,అర్జున్ రావు, మూర్తి, సత్యనారాయణ, చంద్రన్న, ప్రభుదాస్, రామచంద్రయ్య, రాజబాబు, సతీష్ కుమార్, శివ నారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## 'జనసేన' పార్టీలో చేరికలు



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం పరిధిలోని రంపచోడవరం మండలం ఐ.పోలవరం పంచాయతీ ఇర్లపల్లి గ్రామంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కాకి స్వామి, రంపచోడవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు పి.ఆర్.పి. శ్రీను ఆధ్వర్యంలో ఐ.పోలవరం పంచాయతీకి చెందిన సోదే వినోద్ కుమార్ మిత్ర బృందం, వీరమహిళలతో జనసేన పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేస్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతీ జనసైనికులు, వీరమహిళలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండలం ఉపాధ్యక్షులు రాగాల సురేష్, జనసేన పార్టీ వీరమహిళ రమణి, జిల్లా సంయుక్త కార్యదర్శి నర్సి ఎర్రయ్య, సీనియర్ నాయకులు సీతయ్య, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీలో గణేశ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి




**– నగర గణేశ ఉత్సవ సమితి**

**– సెప్టెంబర్ 7న రూరల్ సమావేశం నిర్వహణకు తీర్మానం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** క్రోధినామ సంవత్సర వినాయక చవితి సందర్భంగా స్మార్ట్ సిటీలో వాడవాడలా గణపతినవరాత్రుల నిర్వహణకు ఆటంకాలు లేకుండా అత్యంత ఘనంగా ఉత్సవాలు నిర్వహించేందుకు తోడ్పాటు చేయాలని నగర గణేశ ఉత్సవ సమితి తీర్మానించింది. దేవాలయం వీధిలోని పెండా చలమయ్య కళ్యాణ మండపంలో సమితి కన్వీనర్ యెనిమిరెడ్డి మాల కొండయ్య అధ్యక్షతన సిటీ రూరల్ పథాధికారుల సమావేశం జరిగింది. సమితి 35వ వార్షికోత్సవం సందర్భంగా జూలై23న వినాయక సాగర్ ప్రాంగణంలో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 168వ జయంతి, ఆగస్ట్ 7న రూరల్‌లో విస్తృత స్థాయి సమావేశం, ఆగస్ట్ 15న సాంబమూర్తినగర్ డాల్ఫిన్ కోలనీలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించారు. నగరగ్రామీణ ప్రాంతాల్లో వాడవాడలా గణపతి ఉత్సవాలు నిర్వహించే కమిటీలను సమితి ప్రత్యేక ఆహ్వానితులుగా గౌరవసభ్యులుగా భాగస్వామ్యం చేయాలని ప్రతిపాదించారు. చవితి ఉత్సవా లకు నిర్వహణలో ప్రభుత్వశాఖల పరంగా అవసరమైన ట్రాన్స్‌కో కరెంటు పోలీస్ మైక్ లైసెన్స్ కార్పోరేషన్ పంచాయతీ పారిశుద్ధ్య నిర్వహణ, నిమజ్జనం రోజున మద్యం అమ్మకాల నిషేధం పాఠశాలల సెలవు మున్నగు అంశాలపై సమగ్రంగా చర్చించారు. సమితి గౌరవ అధ్యక్షులు దూసర్లపూడి రమణరాజు, పూర్వ అధ్యక్షులు దువ్వూరి సుబ్రహ్మణ్యం, రూరల్ కన్వీనర్ రంభాల వెంకటేశ్వరరావు, సిటీ కన్వీనర్ సాలగ్రామలక్ష్మీ ప్రసన్న, పథాధికారులు పైండా వేంకటనారాయణ, కంచుమర్తి అప్పాజీ, సీనియర్ పదాధికారులు మొసలిగంటి సురేష్ కుమార్, బొలిశెట్టి వేంకట రామకృష్ణ, కవికొండల భీమ శంకరం, బండారు అయోధ్య రామయ్య, చిలుకూరి మనోజ్ కుమార్, చెక్కా రమేష్, సరిపెల్ల శ్రీరామచంద్ర మూర్తి, దిలీప్ కుమార్ సదనాని, దొడ్డి వీరేంద్ర, కర్రి పాపారావు, సంగాని సత్యం, సి.హెచ్. శ్రీనివాసరావు, అరిపిరాల శ్రీనివాస్, టి.రామారావు, ప్రసాద్, చిన్న, రాజ్ కుమార్, కామేష్, బాబి, ప్రకాష్ మున్నగువారు పాల్గొన్నారు.

## కొడవలి బౌద్ధ మహా స్తూపం సందర్శించిన హైకోర్టు న్యాయవాది శ్రీమన్నారాయణ



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలోని బౌద్ధ మహా స్తూపాన్ని హైకోర్టు ప్రముఖ న్యాయవాది నంబూరి శ్రీమన్నారాయణ ఆదివారం సందర్శించారు. కొడవలి బౌద్ధ మహా స్తూప పరిరక్షణ సమితి తరపున కొడవలి బౌద్ధ క్షేత్ర సంరక్షణకై హైకోర్టులో కేసును వాదిస్తున్న హైకోర్టు ప్రముఖ అడ్వకేట్ నంబూరి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో పరిరక్షణ సమితి సభ్యులు, బౌద్ధసంఘాల, ప్రజాసంఘాల ప్రతినిధులు మరియు హైకోర్టు జూనియర్ అడ్వకేట్ మహర్షి ఆదివారం కొడవలి బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించారు.క్రీస్తు పూర్వం 2వ శతాబ్దానికి చెందిన బౌద్ధ ధాతుగర్భ స్తూపం దర్శించి ఉపాసకులు అందరూ ప్రదర్శన గావించి, బుద్ధ వందనం త్రిశరణ, పంచశీల పఠించి, బుద్ధుని చిత్రపటం వద్ద పుష్పాలు సమర్పించారు. అనంతరం హైకోర్టు అడ్వకేట్ నంబూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పురావస్తు శాఖచే రక్షిత కట్టడంగా ప్రకటింపబడిన ఏ పురాతన క్షేత్రంలోనూ త్రవ్వకాలు జరగరాదని, కానీ అందుకు విరుద్ధంగా కొడవలి బౌద్ధ క్షేత్రంలో గతంలో త్రవ్వకాలు జరిగాయని, కొడవలి బౌద్ధ మహాస్థూప పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించి త్రవ్వకాలను నిలిపివేస్తూ స్టే తీసుకువచ్చామని తెలియజేశారు. హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ఆ ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరుగుచున్నదేమోననే విషయం పరిశీలించి వాస్తవాలను తెలుసుకోవడం కోసం క్షేత్రపర్యటనకు వచ్చామని ఆయన తెలియజేశారు.

ప్రధాన బౌద్ధ క్షేత్రం ఉన్న ధనం దిబ్బకొండతోపాటు, నామాల కొండ, తురకల కొండ మరియు మైనింగ్ ప్రాంతాలను తమ బృందం పరిశీలించిందని, తాము పరిశీలించిన విషయాలన్నింటినీ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ముందు ఉంచుతామని ఆయన తెలియజేశారు. ఈ క్షేత్ర పర్యటనలో కొడవలి బౌద్ధ మహా స్తూప పరిరక్షణ సమితి అధ్యక్షులు పెయ్యల పావన్ ప్రసాద్, కార్యదర్శి కాశి రామారావు, కోశాధికారి పంతగడ రాంప్రసాద్, ఇనకోటి రాంబాబు, పోతుల శ్రీనివాస్, కాకినాడ అంబేద్కర్ బుద్ధవిహార్ అధ్యక్షులు డా. కోరుకొండ బాబ్జీ, ఉపాధ్యక్షుడు దాసరి వెంకట్రావు, బౌద్ధసంఘాల బాధ్యులు డా. ఆర్.యస్.జవహర్, డా. కె.భానుమతి, నల్లా సరోజిని, పి.యస్.ఆర్. ప్రసాద్, కె. శ్రీలక్ష్మి, కాదా సత్య, పి.వి. సత్యనారాయణ, జి. నాగార్జున, భూపతి పార్వతి, జి. మంగ, జయదేవ్, యన్.వి. అబ్బాయి, పాకా చంద్రరావు, బూసి నాగేంద్ర, కె.వి. మౌర్య, ముంగండ సుబ్బారావు, ముత్తాబత్తుల వెంకట్రావు, కాశి వెంకటరావు, పిల్లి భీమారావు, డా. రామ్ మోహన్ ప్రసాద్, సునీత, ప్రజాసంఘాల బాధ్యులు జె.వెంకటేశ్వర్లు, మిరియాల శ్రీనివాస్, గ్రంధి నాగేశ్వరరావు, వై. రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నిర్వసితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోండి



**– రైతు, వ్యవసాయ సంఘం నాయకులు**

**కూనవరం, మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్ట్ వల్ల నష్టపోతున్న ప్రతి ముంపు బాధితుడికి న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రభుత్వానికి వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దడాల సుబ్బారావు అన్నారు. మండలంలోని 41 కాంటూరు లో ఉన్నా బొజ్జరాయి గూడెం గ్రామాన్ని రేపాక, పల్లూరు గొమ్ము అయ్యవారిగూడెంలో పర్యటించారు. ఆయనతో పాటు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంటూరు పేరుతో ఈ ప్రాంతంలో ఉన్న ముంపు బాధితులకు అన్యాయం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని అన్నారు.కాంటూరుతో సంభంధం లేకుండా ప్రతి ముంపు బాధితుడికి ప్యాకేజీ ఇవ్వాలని అన్నారు.ప్యాకేజీ ఇచ్చే నాటికి 18 ఏళ్ళు నిండిన ప్రతి యువతి యువకులకు ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేసారు. పోలవరం ముంపు ప్రజలకు ఇచ్చిన పునరావాస కేంద్రాలు గతంలో వచ్చిన వరదలకు మునిగాయని గుర్తు చేసారు. ఈ విషయం పై ప్రభుత్వం పునరాలోచించాలని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి హామీ పథకం తప్ప ఎటువంటి అభివృద్ధి కానీ, బ్యాంకు రుణాలు కానీ జరగలేదని అన్నారు. రైతులకు సబ్సిడీలు కూడా అందడం లేదని, రైతు భరోసా లాంటివి వర్తించడం లేదని అన్నారు.

రైతుసంఘం నాయకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రస్తుత ప్రభుత్వాలకు పోలవరం ప్రాజెక్ట్ మీద ఉన్న శ్రద్ధ నిర్వసితులకు న్యాయం చేయడం మీద లేదని అన్నారు. ఎంతవరకు స్పిల్ వే, కాపర్ డామ్ అంటున్నారు తప్ప ముంపు బాధితులకు ప్యాకేజీ ఇవ్వడం గురించి మాట్లాడడం లేదని అన్నారు.ఇప్పటికైనా ముంపు బాధితులకు న్యాయం జరిగిన తర్వాత మాత్రమే ప్రాజెక్ట్ ని నిర్మించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, నాను పల్లి వెంకటేశ్వరావు, సర్పంచ్ నాగమణి బొగ్గా వెంకమ్మ, ఎంపీటీసీ అమ్మాజి, బొర్రయ్య శ్రీనివాసరావు, ఉపేంద్ర మురళి మరియు మండల రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు

**– రాష్ట్ర 26 జిల్లాల నుండి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రాక**

**– ఏఐఎస్ఎఫ్ జెండాలు తోరణాలతో ముస్తాబైన కాకినాడ**

**– ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి.జాన్సన్ బాబు, కె.శివారెడ్డి వెల్లడి**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర విద్య వైజ్ఞానిక రాజకీయ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు ఈనెల 8 నుండి 10 వరకు కాకినాడ సూర్య కళామందిర్‌లో జరుగుతున్నాయని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.జాన్సన్ బాబు, కే.శివారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడలో పలు కూడళ్ళ వద్ద ఏఐఎస్ఎఫ్ తోరణాలతో అలంకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ 26 జిల్లాల నుండి విద్యార్థిని విద్యార్థులు హాజరవుతున్నారని వారు తెలిపారు విద్యార్థి ఉద్యమాల రథసారథి భారతదేశ విద్యార్థి లోకానికి స్ఫూర్తిని చైతన్యాన్ని కలిగించి సంఘటిత శక్తిగా ముందుకొచ్చిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందన్నారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకై విద్యా ప్రవేటికరణ, కార్పొరేట్ కరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించాల్సిన అవశ్యకత ఏర్పడిందన్నారు. ఈ శిక్షణ తరగతులకు ముందుగా ఏఐఎస్ఎఫ్ జెండాను మానవ హక్కుల ఉద్యమ నేత, మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ముప్పాళ్ళ సుబ్బారావు ఆవిష్కరిస్తారని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుతారని, మాజీ ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఉద్యమనేత కత్తి నరసింహారెడ్డి ప్రారంభ ఉపన్యాసం చేస్తారని వారు తెలిపారు. కావున ఈ కార్యక్రమాన్ని అన్ని వర్గాలవారు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## రూపాయి నాణేలతో వెంకన్నకు తులాభారం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కలియుగ దైవం కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం రూపాయి నాణెంలతో తులాభారం నిర్వహించారు. వెదిరేశ్వరం గ్రామానికి చెందిన సయ్యాపరాజు కాశీరాజు కుమారుడు చిట్టి వెంకటరాజు కుమార్తె ఆధ్యకు తులబారం నిర్వహించి తల్లిదండ్రులు మొక్కులు తీర్చుకున్నారు. రూపాయి నాణెలతో తులాభారం వేసి ఆ మొత్తాన్ని స్వామివారికి సమర్పించారు.

## వాహనాలకు హైసెక్యూరిటి ప్లేట్‌లు తప్పనిసరి

**– ఆర్టీఓ హరినాధరెడ్డి**



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** మోటారు వాహనాల చట్టం ప్రకారం ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా హైసెక్యూరిటి రిజిస్ట్రేషన్ ప్లేట్‌లు (హెచ్.ఎస్.ఆర్.పి.) అమర్చుకోవాలని పెద్దాపురం ఆర్టీఓ ఎం.హరినాధరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ రవాణా శాఖ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు వాహన యజమానులు తమ వాహనం కొన్న డీలర్ ద్వారా ఈ నెల 15వ తేదిలోగా హెచ్.ఎస్.ఆర్.పి. ప్లేట్‌లను అమర్చుకోవాలన్నారు. ఈ నెల 16వ తేది నుండి పోలీస్ శాఖ సమన్వయంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, హెచ్.ఎస్.ఆర్.పి. లేని ద్విచక్ర, లైట్ మోటార్ వాహనాలకు రూ.300/–, హేవీ రవాణా వాహనాలకు రూ.600/– జరిమానా విధించనున్నట్లు ఆర్టీఓ హరినాధరెడ్డి తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారి వాహనాల ఆర్.సి. రద్దు చేయడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆర్టీఓ పేర్కొన్నారు.

## మంత్రి సుభాష్‌ని కలిసిన జోనల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రామచంద్రపురం జోనల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు ఆదివారం కార్మిక శాఖ మంత్రి సుభాష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. లే సందర్భంగా వారు జోనల్ అసోసియేషన్ కార్మికశాఖ మంత్రి సుభాష్‌కు బడ్జెట్ స్కూల్స్ యొక్క సమస్యలను వివరించారు. మంత్రి సుభాష్ స్పందిస్తూ సంబంధిత రాష్ట్ర అధికారులతో మాట్లాడి ప్రైవేట్ స్కూల్స్ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో కోనసీమ జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు దొడ్డ సత్తిబాబు, గౌరవ అధ్యక్షులు లైన్ మోడరన్ జి.వి.రావు, నియోజకవర్గ అధ్య క్షులు ప్రగతి రాంబాబు, గురుదేవ్ గిరీష్ ప్రభు, పట్టణ అధ్యక్షులు, సన్ షైన్ సురేష్, సెంటెన్ గ్లోరియా శ్రీకాంత్, పామర్రు బాబు, ద్రాక్షారామ విజయ్ కుమార్, వైష్ణవి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి హరీష్‌ను అభినందించిన లీగల్ సెల్ అధ్యక్షుడు జోగేష్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఎంపిగా రికార్డు స్థాయి విజయం సాధించటమే కాక పార్టీ విప్‌గా ఎంపికైన ఎంపి హరీష్ మాధుర్ ను లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ అభినందించారు. ఎంపి హరీష్ మాధుర్ ఎంపిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం జిల్లాలో ఆదివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ముమ్మిడివరం నియోజకవర్గం నుండి అమలాపురం నియోజకవర్గం మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా తాళ్ళరేవు వద్ద జోగేష్ ఎంపి హరీష్ మాధుర్‌ను కలిసి దుశ్శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా హరీష్ మాధుర్ బాలయోగి మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెచ్ ఆర్ డి మెంబర్ నేదునూరి వీర్రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోర్త సత్తిబాబు, మాజీ సర్పంచ్ గుమ్మళ్ళ సాగర్, బి.వెంకటేష్, పి.నాని బి.అధీర్ సేన్ పాల్గొన్నారు.

# గాలీవానా వచ్చిందంటే కరెంట్ గల్లంతే

**– రెండు నెలలుగా వినియోగదారుల పాట్లు**

**– పగలు మరమ్మతులు రాత్రులు గాలివానతో కటింగ్**

**పెరవలి, మేజర్ న్యూస్ :** అన్నవరప్పాడు మల్లేశ్వరం కడింపాడు పిట్టల వేమవరం నల్లాకులవారిపాలెం కొత్తపల్లి అగ్రహారం ఖండవల్లి గ్రామాలకు సంబంధించిన మల్లేశ్వరం ఫీడర్ పై ఉన్న ఈ గ్రామాలకు చినుకు పడిన గాలి వీచిన ఎండ కాచిన విద్యుత్ కటింగ్ గత రెండు నెలలుగా ఈ గ్రామస్తులు పడుతున్న పాట్లు వర్ణనాతీతం పగలు రిపేర్లు పేరుతో విద్యుత్ కటింగ్ చేస్తే రాత్రులు గాలివాన పేరుతో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు పగలు మరమ్మత్తులు పేరుతో విద్యుత్ సరఫరాను ఉదయం నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిలుపుదల చేస్తే కరెంట్ ఇచ్చారు కదా అని సంతోషపడే సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు ఇదేంటి అని ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తే నాదుడే కరువయ్యారు గత రెండు నెలలుగా మల్లేశ్వరం ఫీడర్ పరిధిలోని నూతనంగా 33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేయడానికి ప్రతిరోజు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నారు విద్యుత్ స్తంభాలు



కొత్త లైన్లు ఏర్పాటు చేసిన ప్రజలకు పాట్లు మాత్రం తప్పడం లేదు గత నెల రోజులుగా చెట్లు తొలగించడం మరమ్మత్తులు జంపర్ కటింగ్ వంటి పేర్లతో వినియోగదారులను ముప్పు తిప్పలు పెడుతున్నారు ఆధునిక పరిజ్ఞానం పెరిగే కొలది కటింగ్లు కూడా అదే స్థాయిలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పెరుగుతున్నాయి గ్రామ కూడలి వద్ద ఏబి స్విచ్లు ఏర్పాటు చేసిన వీటిని వినియోగించడంలో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు ఈ స్విచ్ఛుల వలన ఏ గ్రామంలో అయితే విద్యుత్ లైన్ లకు ట్రాన్స్ఫర్ వద్ద గాని మరమ్మత్తులు గురైతే ఆ స్విచ్ ను వినియోగించి ఆ గ్రామంలో మాత్రమే విద్యుత్ సరఫరా నిలిపి వేసి మిగిలిన గ్రామాలకు విద్యుత్ సరఫరా ఇచ్చేందుకు ఈ స్విచ్ లు వినియోగిస్తారు కానీ విద్యుత్ శాఖ అధికారులు వినియోగదారుల ఇబ్బంది పడే విధంగా ఈ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నారు అని ప్రజల ఆరోపిస్తున్నారు. దీనితో పగలు రాత్రి తేడా లేకుండా విద్యుత్ వినియోగదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పెరవలి సబ్ స్టేషన్ ఎఇ డేవిడ్ నిచ్చల్ ను వివరణ కోరగా నాలుగు గ్రామాలలో కరెంట్ సరఫరా సమస్యలు ఉన్నప్పుడు మాత్రమే నిలిపివేస్తున్నాం కానీ మిగిలిన సమయాల్లో విద్యుత్ సరఫరాను అందిస్తున్నామని ఆగస్టు 10వ తేదీ లోపు సబ్ స్టేషన్ పనులు కంప్లీట్ చేసి మెరుగైన విద్యుత్ సరఫరాను అందిస్తామని ఒక నెలరోజుల పాటు ప్రజలు తమకు సహకరించాలని కోరారు.

## జనసేన పార్టీ ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసిన జ్యోతుల



**గొల్లప్రోలు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడిగా జనసేన పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎంపికైన పిడుగు హరిప్రసాద్‌ను పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకుడు జ్యోతుల శ్రీనివాసు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ సందర్భంగా సాయి ప్రియ సేవా సమితి అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ పిడుగు హరిప్రసాద్ సేవలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరం ఉందన్నారు. అలాగే సామాజికరంగంలో విశేష అనుభవం కలిగిన పిడుగు హరిప్రసాద్‌ని జనసేన పార్టీ నుంచి శాసనమండలికి ఎంపికపై పెద్దల సభలో సామాన్య ప్రజల సమస్యలను జనసేన పార్టీ నుంచి వినిపించడం జరుగుతుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు పేర్కొన్నారు. జనసేన పార్టీలో సమన్యాయం పాటించి పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న హరి ప్రసాద్‌కు శాసనమండలంలో అవకాశం కల్పించిన రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్‌కి సాయిప్రియ సేవా సమితి జనసేన పార్టీ సీనియర్ నాయకుడు జ్యోతుల శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు.

## డొక్కా సీతమ్మ క్యాంటీన్లలకు పవన్ కళ్యాణ్ వల్లే ప్రాచుర్యం




**అంబాజీపేట,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లతోపాటు డొక్కా సీతమ్మ క్యాంటీన్లను కూడా ఏర్పాటు చేసి వాటికి ప్రాచుర్యం కల్పిస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పేర్కొనడం పట్ల కోనసీమ ఆహారనిధి అధ్యక్షుడు వీరంశెట్టి సతీష్ హర్షం వ్యక్తం చేశారు.

మండలంలోని ఇరుసుమండలో ఆదివారం కోనసీమ ఆహారనిధి బృందం, డొక్కా సీతమ్మ 5వ తరం వారుసుడితో కృతజ్ఞతాభివందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ 2018లో సీతమ్మ స్ఫూర్తితో మీరు మేము కలుద్దాం..అన్నార్తుల ఆకలి తీరుద్దాం అనే నినాదంతో కోనసీమ ఆహార నిధి ఏర్పాటు చేసామన్నారు. మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోనసీమ, కాకినాడ పర్యటనలో మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లతోపాటు డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారన్నారు. ఈ ఏర్పాట్లు కార్యరూపం దాల్చుతుండటంతో సీతమ్మ 5వ తరం వారసుడు డొక్కా భీమశంకర కామేశ్వరరావు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలావుండగా లంకల గన్నవరంలో ఉన్న డొక్కా సీతమ్మ ఇంటిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, ఆమెపై ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని తీసి ప్రచార, సినీ మాధ్యమాల్లో బహుళ ప్రచారం కల్పించాలని రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్‌ను సతీష్ బృందం కోరింది. తొలుత లంకల గన్నవరంలోని సీతమ్మ ఇంటిని ఆహారనిధి బృందం సందర్శించిన అనంతరం గన్నవరంలోని డొక్కా సీతమ్మ వారధి వద్ద ఉన్న సీతమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మండలంలోని ఇరుసుమండలో పేదలకు అన్న వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆహారనిధి సభ్యులు గట్టెం వీరు, బండారు సురేష్, పోలిశెట్టి పవన్ మహేష్, రంకిరెడ్డి పండు, బ్రహ్మాజీ, శ్రీనివాస్, చీకట్ల కిరణ్, ఆర్.కె.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం..



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఏలేశ్వరం నగర పంచాయతీ, ఏలేశ్వరం మండలంలోని అప్పన్నపాలెం, బద్రవరం, పలు గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఆది వారం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ కృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు అనంతరపు రాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఇండియన్ గ్యాస్ డీలర్ కాపవరపు రాజబాబు, మర్రివీడు మాజీ సర్పంచ్ ప్రముఖ న్యాయవాది గండేటి కిషోర్ బాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కాకాడ నాగేశ్వరరావు, కౌన్సిలర్లు ఎండగుండి నాగబాబు, మసిరపు నాగేశ్వరరావు, అధికార్ పాల్గొన్నారు. బద్రవరం గ్రామంలో వంగలపూడి నాగ బాబు, అప్పన్నపాలెం గ్రామంలో సంజయ్ ఆధ్వర్యంలో జరుగగా పెద్ద ఎత్తున మాదిగ మహిళలు, యువత, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 30 సంవత్సరాలుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చేసిన పోరా టాలు వాటి విశిష్టత ఏబిసిడి వర్గీకరణ తదితర అంశాలపై వక్తలు మాట్లాడారు.

## స్మార్ట్ సిటీలో 40 శాతం వీధి దీపాలు వెలగడం లేదు

**– పౌర సంక్షేమ సంఘం**





**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్మార్ట్ సిటీ కాకినాడ నగరంలో వెలగని వీధి దీపాలు ఎక్కువగా వున్నాయని, 40 శాతం వెలగడం లేదని, శాలిపేట జవహర్ వీధి వంటి ప్రధాన రహదారుల్లో అంధకారం ఎక్కువయ్యిందని పౌరసంక్షేమ సంఘం పేర్కొంది. ఈమేరకు 35, 39, 40, 42, 13, 24, 11, 8, 3, 12, 33, 46 డివిజన్లలోని పలు వీధుల్లో రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగక ఏర్పడిన అంధకార దుస్థితిని ఆయా ప్రాంతాల్లో పౌరసంఘం స్థానిక కమిటీలు ప్రత్యేకంగా పర్యటించి పరిశీలించారు.

ప్రతి డివిజన్ లోనూ పలు చోట్ల పది విద్యుత్ స్తంభాలకు దీపాల అమరిక లేక పోవడాన్ని గుర్తించారు. చీకట్లోవీధి కుక్కల బెడద ఎక్కువయ్యిందన్నారు. పాద చారులు, మోటార్ సైకిళ్ళపై వెళ్ళేవారిని వెంటపడి తరుము తున్నాయన్నారు. ప్రజా ఫిర్యాదులతో ప్రమేయం లేకుండా కార్పొరేషన్ అధికారులు వెలగని వీధిదీపాలను, స్తంభాలకు ఏర్పాటు చేయాల్సిన దీపాల అమరికను గుర్తించి చర్యలు వహించాలని పౌర సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు కోరారు. చర్యలు వహించకుంటే వీధి స్తంభాలకు స్థానిక కమిటీలతో పబ్లిక్ డిమాండ్‌గా రెడ్ నోటీస్‌లు వ్రేలాడదీస్తామని పేర్కొన్నారు.

## ఇసుక దోపిడీ శకం ముగిసింది



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** జగన్ ఇసుక దోపిడీ శకం ముగిసిందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి వ్యాఖ్యానించారు. ఆదివారం రంపచోడవరం తాపీ మేస్త్రీల సంఘం నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీషదేవి పాల్గొన్నారు. రంపచోడవరం అంబేద్కర్ సెంటర్లో నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ఎమ్మెల్యే శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ తాపీ మేస్త్రి సంఘం నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జూలై 8 నుంచి ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు.లోడింగ్, రవాణా చార్జీలు చెల్లించి ఇసుక ఉచితంగా పొందవచ్చని ఎమ్మెల్యే శిరీష దేవి ప్రకటించారు. లక్షలాది మంది కార్మికులు, కూలీలకు, ప్రజలకు ఇది శుభకరమైన వార్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రిల సంఘం నాయకులు, మేస్త్రిలు, ఎన్డీఏ కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ

**– ఆర్డీఓ సీతారామారావు**



**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లాఉన్నతాధికారులఆదేశాలమేరకు నిర్వహిం చడం జరుగుతుందని, ఆర్డీఓ జె.సీతారామారావు తెలిపారు. కావున డివిజన్‌లోని 11మండలాల పరిధిలోగలప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు.

## సౌర విద్యుత్ ఇలా పొందాలి..

## అందుబాటులోకి ప్రధాన మంత్రి సూర్య ఘర్ సోలార్

**– గృహ విద్యుత్ వినియోగదారులకు ప్రయోజనం – రూ.2.20 లక్షలతో యూనిట్**

**– రూ.78 వేలు కేంద్ర సబ్సిడి – సులభ వాయిదాలతో బ్యాంక్ రుణం – ఎపిఇపిడిసిఎల్ ఇఇ ప్రభాకర్**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ సోలార్ స్కీమ్ వినియోగదారులకు అందుబాటులోకి వచ్చిందని పెద్దాపురం ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ ద్వారా ఈ పథకం అమలు చేస్తుందని ఎపిఇపిడిసిఎల్ ఆధ్వర్యంలో గృహ వినియోగదారులకు ఈ యూనిట్లను అందిస్తుందని తెలిపారు. దీనికోసం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణి సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏజన్సీ నెలకొల్పి, యూనిట్ పరికరాలను వినియోగదారులకు అందిస్తుందన్నారు. వినియోగదారులు ఈ పథకంలో యూనిట్ నెలకొల్పదలచుకుంటే ఆయా మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ ఏఇలను సంప్రదించాలని ఇఇ తెలిపారు. తమ ఆధీనంలోని ఏజెన్సీ ద్వారా బ్యాంక్ రుణాలతో యూనిట్ పరికరాలను వినియోగదారులకు అందిస్తారని యూనిట్ మొత్తం ఖర్చు రూ.2.20 లక్షలు అవుతుండగా, ఇందులో లబ్దిదారుడు రూ.20వేలు మాత్రమే జమ చేయవలసి ఉందని, రూ.78వేలు కేంద్రం సబ్సిడిగా అందిస్తుండగా, మిగిలిన మొత్తం సులభ వాయిదాల పద్దతిలో ఎటువంటి సెక్యూరిటి పత్రాలు లేకుండా బ్యాంక్‌లు రుణాలు అందిస్తున్నాయని తెలిపారు. లబ్దిదారులు తమ నివాసాలపై సోలార్ యూనిట్‌ను అమర్చుకుంటే దాని నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను స్థానిక మండల కేంద్రాల విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక మీటర్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సోలార్ సిస్టమ్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను లబ్దిదారులు నేరుగా వాడుకోవడం కుదరదని, దీనిని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన సర్వీసు ద్వారా లబ్దిదారులు వాడుకున్న విద్యుత్ బిల్లులు నగదును మినహాయించుకుని లబ్దిదారులు ఉత్పత్తి చేసిన విద్యుత్‌కు ప్రభుత్వం నగదు చెల్లిస్తుందని ఇఇ తెలిపారు. ఈ విధానంలో వినియోగదారులు తాను ఉత్పత్తి చేసిన విద్యుత్ కంటే అదనంగా వాడుకుంటే బిల్లి చెల్లించవలసి ఉంటుందని ఇఇ తెలిపారు. దీని కోసం ఆయా లబ్దిదారుల ఇంటికి ప్రత్యేకంగా వేరే విద్యుత్ లైన్ వేయనవసరం లేదని, ఉన్న లైన్‌ల ద్వారానే సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రధాన మంత్రి సోలార్ విద్యుత్ పథకంలో యూనిట్లను ఏర్పాటు చేసుకునే లబ్దిదారులు ధరఖాస్తు చేసుకోవాలని, దీనిలో భాగంగా ఏర్పాటు చేసిన ఏజెన్సీ ద్వారా యూనిట్లు అందించడం జరుగుతుందని, ఎపిఇపిడిసిఎల్ పెద్దాపురం ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ తెలిపారు.

## మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు

**– దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యాలు ఏర్పాట్లు**



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఆషాఢ మాస జాతర మహోత్సవాల సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబ డుతున్నాయి. దీనిలో భాగంగా ఆదివారం వేలాది సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు సమర్పించుకోవడం జరిగింది. దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు, ఛైర్మన్ చింతపల్లి బ్రహ్మాజీల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా క్యూలైన్ల ఏర్పాటు, క్యూలైన్‌లో భక్తులకు మంచినీటి సౌకర్యంతో పాటు, చిన్న పిల్లలకు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో పాలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే శానిటేషన్ సిబ్బందితో దేవస్థానం ఆవరణలో మరియు పరిసర ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడం జరిగింది. పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ సిబ్బంది ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకరశాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు ఉన్నారు.

## ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి



పెరవలి, మేజర్ న్యూస్ : ప్రభుత్వాలు మారితే ప్రజా సంక్షేమం చూస్తారని ప్రజలు ఆశిస్తే ఆ ప్రజలకే నీడ లేకుండా అధికారులు వ్యవహరించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వివరాల్లోకి వెళ్తే పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామపంచాయతీ పరిధిలో వాటర్ ట్యాంకు వద్ద గ్రామస్తుల సహకారంతో వేసిన చలువ పందిరి అందులో దాతలు ఇచ్చిన బెంచీలను తొలగించాలని పంచాయతీ కార్యదర్శి ఈవోపీఆర్డి హుకుం జారీ చేయడంతో ప్రజలు విస్తుపోయారు. ఒకపక్క చెరువు ఉండటం మరొక పక్క ఓవర్ హెడ్ ట్యాంకు మంచినీటి ప్లాంటు ప్రక్కనే షిరిడి సాయిబాబా ఆలయం ఉండటంతో ఈ ప్రదేశంలో గ్రామ ప్రజలు ఇక్కడ ఒక పందిరి వేసుకుని దాతలు సహకారంతో ఇచ్చిన బెంచీలు వేసుకుని కూర్చుని కాలక్షేపం చేస్తూ ఉంటారు. మంచినీటి కోసం వచ్చే గ్రామస్తులు వేచి ఉండటానికి చల్ల గాలి తీసుకోవడానికి వృద్ధులు యువకులు అక్కడ కాలక్షేపం చేస్తూ ఉంటారు అటువంటి పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శి ఆ ప్రదేశానికి వెళ్లి పందిరి ఉండకూడదు సిమెంట్ బెంచీలు ఉండకూడదు అని వాటర్ ప్లాంట్ నిర్వహిస్తున్న సిబ్బందికి హుకుం జారీ చేస్తూ తొలగించాలని ఆదేశాలు ఇవ్వటంతో వాళ్లు బెదిరిపోయారు. ఇదే సమయంలో పందిరికి వేసిన సీలింగ్ ఫ్యానును తొలగించడం జరిగింది. ఈ విషయం గ్రామస్తులకు తెలిసి వెంటనే పంచాయతీ కార్యదర్శి తో పందిరి వలన సిమెంట్ బెంచీలు వలన మీకు వచ్చిన ఇబ్బంది ఏమిటిచెప్పండి అని నిలదీస్తే సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయారు. అసలు పంచాయతీ కార్యదర్శి పార్టీ కార్యకర్త లేక అధికార ఏమిటో ఆయన వ్యవహార శైలి అర్థం కాక ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. ఒకవైపు గ్రామంలో పారిశుధ్యం అంతంతమాత్రంగా ఉండటం జాతీయ రహదారి ప్రక్కన తుక్కువేయటం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం తో ప్రజలు తీవ్ర ఆగ్రహ వేషాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని గ్రామ సర్పంచ్ పంతం బాల సుందరి ని వివరణ అడగగా బెంచీలు పందిరి తొలగించాలని పంచాయతీ కార్యదర్శి ఏకపక్షంగా ఆదేశించడం జరిగిందని ఈ విషయం తనకు తెలియదని గ్రామస్తులు తనకు ఫిర్యాదు చేసిన తర్వాత తెలిసిందని ఈ విషయం అడుగుదామంటే పంచాయతీ కార్యదర్శి ఫోను తీయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెలలో ప్రభుత్వం అందించిన పెన్షన్లు పంపిణీ వ్యవహారంలో కూడా ప్రోటోకాల్ పాటించలేదని తన ప్రమేయం లేకుండా పెన్షన్లు పంపిణీ జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పిరమిడ్ ధ్యాన జ్ఞాన మహా యజ్ఞానికి ముఖ్యఅతిథిగా కందుల తేజ



**పెరవలి, మేజర్‌న్యూస్ :** కానూరు అగ్రహారం గ్రామంలో జూలై 7వ తేదీ ఆదివారం శ్రీ బాబాజీ పిరమిడ్ ధ్యాన జ్ఞాన మహా యజ్ఞ కార్యక్రమం ఘనంగా జరిగింది .ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిడదవోలు శాసనసభ్యులు రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తనయుడు జనసేన యువ నాయకుడు తేజ విచ్చేశారు. ఈ సందర్భంగా కందుల తేజ మాట్లాడుతూ కానూరు అగ్రహారం గ్రామ ప్రజలందరూ జనసేన పార్టీకి మా నాన్నగారికి మీ గ్రామంలో అద్భుతమైన మెజార్టీ ఇచ్చినందున గ్రామప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.అలాగే మీ గ్రామానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి నాన్నగారితో నేను కూడా మాట్లాడతాను అని సభాముఖంగా ప్రకటించారు.ఈ కార్యక్రమానికి కానూరు అగ్రహారం గ్రామానికి జనసేన పార్టీ ముఖ్య నాయకులను ఆహ్వానించి ఈ కార్యక్రమం విజయవంతం చేసినజనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు దాసం మాణిక్యం కి తీపర్రు జనసేన పార్టీ గ్రామ ప్రెసిడెంట్ పత్తిపాటి ప్రసాద్‌కి జనసేన పార్టీ నాయకులు దాసం సూర్య సుబ్రమణ్యంకి జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి సాదా వెంకటేష్ కి బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు దాసం సూర్యనారాయణ అలాగే, జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు రంకిరెడ్డిప్రసాద్,ఇంటి వెంకటేష్ ,పువ్వల సదాశివ గోపి ,కండెల్లి ప్రశాంత్ ,పంపన నాగప్రసాద్ కోలా సీతయ్యనాయుడు ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.